విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 06, ఫిబ్రవరి 2024

రాజకీయ విభేదాలతో బడుగు వర్గాల ఆశాజ్యోతిని అవమానించడం తగదు

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు నియోజక వర్గంలోని పారుమంచాల, మల్యాల గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఐదేళ్లు అవుతున్న ఆయా గ్రామాల్లో రాజకీయ వర్గవిభేదాలు ఆధిపత్య పోరుతో విగ్రహాలు ప్రారంభోత్స వానికి నోచుకోలేదని, ఇది భారత జాతీకి తీరని అవమానమని వర్గ విభేదాలతో దేశ అణగారిన వర్గాల ఆశాజ్యోతిని అవమానిస్తేచూస్తూ ఊరుకోమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి, సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులో పటేల్ సెంటర్‌లో కేజీ రోడ్డుపై మల్యాల, పారుమంచాల గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను తక్షణమే ప్రారంభించాలని సీపీఐ తాలూకా సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అయితే ఆయన విగ్రహాలు మల్యాల, పారుమంచాల గ్రామాల్లో ఐదేళ్లు గడుస్తున్న రాజకీయ వర్గ విభేదాలతో ప్రారంభానికి నోచుకోలేదన్నారు. విగ్రహాల చుట్టూ పిచ్చి మొక్కలు మొలకెత్తున్నప్పటికీ, ప్రజా ప్రతినిధులకు విగ్రహాలు కనపడలేదా అని మండిపడ్డారు. అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్ల ప్రకారం నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయ్యి పదిహేనేళ్లు అవుతున్నప్పకి నియోజకవర్గ ఎమ్మెల్యే,సర్పంచులు, మండల అధికారులు పదవులు అనుభవిస్తున్నారని, ఆయన లేకపోతే మీరెక్కడ ఉండేవాళ్లో గుర్తు చేసుకోవాలన్నారు. విగ్రహం ప్రారంభోత్సవానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడాలనీ ఈనెల 15 లోపు రెండు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను రాజకీయాలకతీతంగా కులమతాలకతీతంగా పెద్దఎత్తున ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, దళిత సంఘాలను కలుపుకొని విగ్రహాలను ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది వినోద్, సీపీఐ పాములపాడు మండల కార్యదర్శి ప్రసాదు ఏఐటియుసి నాయకులు రాముడు, శ్రీనివాసులు మూర్తుజా, వాసవి శ్రీనివాసులు,రాము,బీచ్ పల్లి, ఎద్దు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

విశాలాంధ్ర -వెలుగోడు : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ ప్రాణాలను సంరక్షించుకోవచ్చు అని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పేర్కొన్నారు.నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ప్రేరణ రూరల్ డెవలప్మెంట్ అండ్ యూత్ అసోసియేషన్ స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి ప్రధాన రహదారి వెంట ప్రజలకు తెలిసే విధంగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీలో ఏఎస్ఐ హుస్సేన్ భాష మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, రోడ్డుని దాటే సమయంలో బైక్ క్రాసింగ్ ఉన్న చోటనే దాటండి, ప్రజలు ఎప్పుడూ రోడ్డుకు ఒక పక్క నుండి నడవండి , లైట్ రంగుల్ని గమనించండి, ఎర్ర లైట్ వేసి ఉంటే ఆగండి, ఆకుపచ్చ రంగు లైట్ వేసి ఉంటే ముందుకు వెళ్ళండి అని బైక్ పైన ప్రయాణం చేసే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ దరించి ప్రయాణం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ జగన్నాథ్, మాధవరావు, కానిస్టేబుల్స్ రవీంద్రుడు మరియు ప్రేరణ యూత్ అసోసియేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సభ్యులు నూలు నాగేశ్వరరావు, వీరబ్రహ్మం, పురుషోత్తం గౌడ్ మరియు కేంద్ర ప్రభుత్వ వాలంటీర్లు సురేష్ కుమార్, రవి కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్ ఆర్డీవోగా మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర- డోన్ రూరల్: నూతన ఆర్డీవోగా మహేశ్వర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము పలువురు అధికారులను బదిలీ సందర్భంగా అన్నమయ్య జిల్లా వీరబల్లి మండల తహసీల్దారుగా పనిచేస్తున్న మహేశ్వర్‌రెడ్డి పదోన్నతిపై డోన్ ఆర్డీవోగా రావడం జరిగిందని, తహసీల్దారుగా 12 ఏళ్ల అనుభవం గల మహేశ్వరరెడ్డి అనంతపురం జిల్లా వజ్రకరూరు, ఆదోనివంటి ప్రాంతాల్లో పనిచేసినట్లు ఆయన తెలిపారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-ప్యాపిలి: మండల పరిధిలోని రాచర్ల గ్రామ సమీపంలోని శ్రీలక్ష్మీ కంబగిరి స్వాముల ఆలయానికి ధర్మకర్తల నియామనికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈవో నాగిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ కంబగిరి స్వాముల ఆలయమునకు ధర్మకర్తల నియమానికి ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు పూర్తి చేసి కర్నూల్ దేవాదాయ ధర్మదాయశాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని ఈనెల 23లోగా దరఖాస్తులను అందజేయాలని ఆయన తెలిపారు. ఈవోవెంట సిబ్బంది వెంకటేశు ఉన్నారు.

వైసీపీ యువకులు టీడీపీలోకి

విశాలాంధ్ర- నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణ వైసీపీ యువకులు నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సోమవారం పట్టణ తెలుగుదేశం నాయకులు ఎస్.ఎం.డి.జమీల్, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరారు. ఆరిఫ్, నేత్ర, ఆదిల్, సంతోష్, షాకీర్, ముఈస్, ఈశ్వర్, నవదీప్, ఖాజా, మహబూబ్, ఫయాజ్, నిఖిల్, సమీర్, అతిక్, కలాం, అవినాష్ తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రసూల్‌ఖాన్ ముర్తుజావలి, జాకీర్ హుస్సేన్, షాలు, నిసార్‌లు పాల్గొన్నారు.

బాల తిమ్మయ్య మృతికి నివాళులు

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని తమడపల్లెకు చెందిన ఎద్దుల బాల తిమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బి.సి.రాజారెడ్డి సాయంత్రం తమడపల్లెకు చేరుకొని బాలతిమ్మయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఇస్మాయిల్ ఖాన్, సుబ్బరాయుడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి మహిళల క్రికెట్ క్రీడా పోటీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం కొండాపురం సచివాలయం పరిధిలోని క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ద్వితీయ స్థానం సాధించిన మహిళా క్రీడాకారులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వి.సుబ్బారెడ్డి అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో పురుషుల విభాగంలో కబడ్డీ, క్రికెట్లో ప్రథమ స్థానం సాధించారు. మహిళా క్రికెట్‌లో ప్రథమస్థానం సాధించారు. ఖో-ఖో, కబడ్డీ, వాలిబాల్ మహిళలు మరియు పురుషుల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. వాలిబాల్ పురుషుల విభాగంలో తృతీయస్థానంలో గెలుపొందారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట తప్పని సీఎం జగన్

విశాలాంధ్ర - డోన్‌రూరల్ : పొదుపు మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం 4వ విడత కూడా నిధులు మంజూరుచేసి మాట తప్పని సీఎంగా జగన్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయారని ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ తిరుమల రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ ఆసరా పథకం కింద నాలుగవ విడత నిధులు మంజూరు చేసిన సందర్భంగా స్థానిక షాదీఖానలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో పొదుపు సంఘాల వారికి రూ.5 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. త్వరలో గోరుకల్లు రిజర్వాయర్ నుండి వచ్చే నీటి సదుపాయంతో నీటి సమస్య తీరనుందని పేర్కొన్నారు.

వైసీపీని వీడిన కుటుంబాలు

విశాలాంధ్ర - బనగానపల్లె : కొలిమిగుండ్లలో వైసీపీకి భారీ షాక్‌తగిలింది.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో కొలిమిగుండ్లకు చెందిన చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ చేరాయి. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీసీ భరోసానిచ్చారు. ఉలువల రామలక్ష్మమ్మ, నరసింహులు, బాలన్న, వెంకట రాములు, వన్నూరప్ప,తలారికంబగిరి, సూర్యనారాయణ, తలారి నాగార్జున, మహిళలు పార్టీలో చేరారు.

దళితుల స్మశాన స్థలంపై అగ్రవర్ణ కన్ను

- అనాధిగా అక్కడే మృతదేహాలు పూడ్చుకుంటున్న దళితులు
- మీది కాదు.. నాదంటున్న సింగిల్ విండో ఛైర్మెన్
- ఆందోళనలో మాల మాదిగలు

విశాలాంధ్ర-రుద్రవరం: మేడలో విలాసవంతమైన జీవితాన్ని గడిపే ధనవంతుడైన పూరి గుడిసెలో ఒక్క పూట కూడు తిని జీవించే కడుబీదవాడైనా చివరికి పోవాల్సింది మట్టిలోకే. అది తెలిసిన పూరి గుడిసెలో జీవించే కడు బీదవాడు గ్రామంలోని ధనవంతుల చేత దానంగా పొందిన స్థలాలలో చివరి ఘట్టమైన మరణం తర్వాత వచ్చే స్మశాన వాటికను ఏర్పరచుకుంటే అదికూడా వారికి అందకుండా నేటి ఆధునిక కాలంలో మాకే స్థలాలు దక్కాలన్న ఆలోచన కొనసాగుతుండడంతో దళితులు ఏమి చేయాలో దిక్కుతోచని జీవితాలను గడుపుతున్నారు. ఇలాంటి సంఘటన మండలంలోని నరసాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నరసాపురం గ్రామానికి చెందిన మాల మాదిగలు దాదాపు 500 కుటుంబాలు గడుపుతున్నారు. అనాదిగా గ్రామంలో నివసించే దళితుల పట్ల మంచి ఆలోచనతో గ్రామానికి చెందిన ఓ అగ్రవర్ణుడు దళితుల కోసం తనకు చెందిన స్థలాన్ని 421 సర్వే నెంబర్‌లో గల కొంత భూమిని స్మశాన వాటికకు ఇచ్చాడు. దీంతో గ్రామానికి చెందిన మాల మాదిగలు చనిపోయిన వారిని పూడ్చి పెట్టుకోవడం నాటి నుండి నేటి వరకు జరుగుతుంది. అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణుడైన సింగిల్ విండో చైర్మన్ గా కొనసాగుతున్న నాగేశ్వరరెడ్డి ఈస్థలం నాది మా పూర్వీకుల నుండి నాకు సంక్రమించింది ఇప్పటి నుండి మీకు ఈ స్థలానికి ఎలాంటి సంబంధం లేదు. ఈస్థలంలో మీరు శవాలను పూడ్చుకోకూడదు అని హుకుం వేశాడు. అంతటితో ఆగకుండా స్మశాన స్థలానికి కంచె వేశాడు. విషయం తెలుసుకున్న మాల మాదిగలు ఈ స్థలం మాకు పూర్వం నుంచి గ్రామ పెద్దలు మాకు స్మశాన వాటికకు దానంగా ఇచ్చారు. దీన్ని మీరు ఆక్రమించుకోవడం దుర్మార్గం మేము చనిపోతే మాపరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తూ కంచెను తొలగించారు. దీంతో నాగేశ్వరరెడ్డి రుద్రవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామ దళితులు నేరుగా రుద్రవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని జరిగిన విషయాన్ని తెలియజేశారు. మేము స్మశాన విషయంలో ఏమి చేయలేము సంబంధిత అధికారులకు తెలియజేయమని చెప్పడంతో అక్కడి నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వందలాది మాల మాదిగలు చేరి తహసీల్దార్‌కు న్యాయం చేయాలంటూ మాస్మశాన వాటికను మాకు చెందేలాగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ మురళీమోహన్ మీకు తప్పకుండా న్యాయం జరిగేలాగా విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో మాల మాదిగలు వెను తిరిగి వెళ్లారు.

అక్రమ పాలనకు చరమగీతం పాడుదాం- మాజీ మంత్రి అఖిలప్రియ

విశాలాంధ్ర- రుద్రవరం: రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ, అరాచక, దౌర్జన్య పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధం కావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలు కాలనీలలో బాబు సూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలను ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచక పాలనతో అన్ని రంగాలకు చెందిన ప్రజలు అధ్వాన స్థితికి చేరడం జరిగిందన్నారు. అన్యాయాలపై అక్రమాలపై రాష్ట్రంలో ఎవరైనా ప్రశ్నిస్తే అలాంటి వారిపై అక్రమ అరెస్టులు దౌర్జన్యాలు చేయడం తప్ప అభివృద్ధి రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ రంగనాయకులు, గురుమూర్తి, ప్రతాపరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, రాజారావు, సోషల్ మీడియా ఆర్గనైజర్ గుర్రప్ప, గిరి, లక్ష్మీకాంత్ యాదవ్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు సమన్యాయం

రాష్ట్రంలో బీసీలకు సమన్యాయం జరగాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి అఖిలప్రియ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అమ్మవారిశాలలో బీసీ సంఘాలకు చెందిన నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ విజయానికి బీసీ నాయకులు ఏకతాటిపైకొచ్చి విజయానికి కృషి చేయాలన్నారు. రానున్నది టీడీపీయే అని, బీసీ సంఘాల నాయకులకు తప్పకుండా సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయాలి

విశాలాంధ్ర-నంద్యాల : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టుఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కాలింగి రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల స్వామిరెడ్డి భవన్‌లో సీపీఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత కాలింగి రాముడు వహించారు. ఈ సమావేశంలో గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోట రాముడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల కాలంలో ఒక ప్రకటన చేయడం జరిగిందని, 2014 జూన్ రెండో నెల చేరిన ఉపాధ్యాయ పోస్టులకు రెగ్యులరేషన్ చేయడం జరుగుతుందని విద్యాశాఖ మంత్రి ప్రకటించారని, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని, కానీ ఉపాధ్యాయుల ప్రమోషన్ విషయాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ విధానం, నోటిఫికేషన్ విధానం ఉండాలన్నారు. ఉమ్మడి జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న వారిని నోటిఫికేషన్ ద్వారా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు వై నరసింహుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన సభ్యుడు వెంకటేశ్వర్లు, వై మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

సారూ..కులగణలో మాకు న్యాయం చేయండి ..!

విశాలాంధ్ర-డోన్: అక్షర దోష కారణంగా గత కొన్నేళ్లుగా ఎస్సీ ధృవపత్రాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మాదాసి, మాదారి కరువ కులానికి న్యాయం చేయాలని మాదాసి, మాదారి కురువ (ఎస్సి) సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి కేసి. మద్దిలేటి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో మహేశ్వర రెడ్డికి డోన్ మాదాసి, మాదారి కురువ (ఎస్సి) సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, మునిస్వామి, శివలింగయ్యల ఆధ్వర్యంలో పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువలు ఊరికి దూరంగా ఉండిట కొండల్లో ఉంటూ గొర్రెలను మేపుతూ జీవనం సాగించేవారన్నారు. ఎస్సీ ధృవపత్రాలు ఇవ్వాలని అప్పట్లోనే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అయితే కాలానుగుణంగా రెవెన్యూ అధికారులు మాదాసి,మాదారి కురువలకు కులగణలో ఎస్సి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా...బీసీ ధ్రువపత్రాలు ఇచ్చి వారి ఎదుగుదలకు అన్యాయం చేశారని ఆరోపించారు. దీంతో మాదాసి, మాదారి కరువలకు ఎస్సి ధ్రువపత్రాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉపాధి, ఉద్యోగాలు పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు కులగణన చేస్తున్నరని, మాదాసి, మాదారి కురవల కులగణనలో ఎస్సీగా నమోదు చేయించుకోవాలని సూచించారు.ప్రస్తుతం సచివాలయంలో అధికారులు కులగణ చేస్తున్నారని, మాకులన్ని మాదాసి, మాదారి కురువగా నమోదు చేయమంటే అధికారులు ఇవ్వడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆయన స్పందించి కలెక్టర్ తో మాట్లాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.రామదుర్గం సర్పంచ్ నాగన్న, ఎదుపెంట సర్పంచ్ జయచంద్ర, నాయకులు బాలమద్ది, శ్రీను, కాసిపతి, మధు శేఖర్, ఫోటోల రవి,వెంకన్న, మల్లేష్, నాగరాజు, సుధాకర్, శ్రీరాములు, వెంకటేష్, వెంకటరాముడు, రంగడు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచేది ఉద్యానపంటలే

విశాలాంధ్ర-శిరివెళ్ల: వాతావరణ సమతుల్యతను, భూ సాంద్రతను, రైతులకు ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటల సాగు లాభదాయకమైనదని ఉద్యాన కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌విఎస్‌కే రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల సచివాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య అధ్యక్షతన గ్రామ ఉద్యాన పంటలతో లాభాలు ఉపయోగాలపై రైతు సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మార్కాపురం వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అర్‌వియస్‌కే రెడ్డి మాట్లాడుతూ మహాదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో అరటి మామిడి, మునగ, మిరప, నిమ్మ,తదితర ఉద్యాన పంటల సాగుకు మహాదేవపురం గ్రామం వెన్నుదన్నుగా నిలిచినదన్నారు. ఉత్పత్తిని ఎగుమతి చేసేందుకు సర్పంచ్ పెద్ది రమణయ్య మార్కెటింగ్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన పంటల సాగు ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధాకర్,సీనియర్ శాస్త్రవేత్త బాలాజీ నాయక్, ప్రొఫెసర్ భార్గవి, సచివాలయ, అర్‌బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బస్ సర్వీసును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల బయలుదేరి బనగానపల్లి, కర్నూలు నుండి హైదరాబాద్‌కు బయలుదేరే ఆర్టీసీ బస్సు సర్వీసును మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ నుండి హైదరాబాద్ (కూకట్పల్లి) బనగానపల్లె ఆర్టీసీ డిపోకు చెందిన బస్సును నంద్యాల జిల్లా ఆర్ఎం రజియా సుల్తానాతో కలిసి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. దాదాపు పది సంవత్సరాల కిందట నిలిచి పోయిన కొలిమిగుండ్ల హైదరాబాద్ బస్ సర్వీసును పున:ప్రారంభిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు రాత్రి 8:15 నిమిషాలకు కొలిమి గుండ్ల నుండి బస్సు మీదుగా హైదరాబాదులోని కూకట్పల్లికి మర్నేటి రోజు ఉదయం 5 గంటలకు చేరుకుంటుందన్నారు. తగినంత మంది ప్రయాణికులు ఉంటే మరో బస్సును కూడా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేస్తారన్నారు.

కార్యక్రమంలో బనగానపల్లె ఆర్టీసీ మేనేజర్ రవికిషోర్, జిల్లా ప్రచార అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎస్వీ కృష్ణారెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, నందకిషోర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో ఆదుకునేది మిత్రులే..!

విశాలాంధ్ర-పాణ్యం: మనకు ఏ ఆపద వచ్చినా ఎవ్వరూ సహకరించని తరుణంలో ధైర్యమిచ్చి ముందడుగు వేసేది ఒక్క మిత్రులేనని జయబాబు పేర్కొన్నారు. నంద్యాలలోని బొమ్మలసత్రం గల పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో వారంతా 2003-06 వరకు బికాం.విద్యను అభ్యసించారు. దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత అంతా ఒక్కసారి కలవాలన్న ఆశ వారిలో చిగురించింది. అందుకు శ్రీనివాసులు వారి గ్రూపులో ప్రస్తావించగా, జయబాబు, దస్తగిరిలు అందుకు అనుగుణంగా ఒక్కఅడుగు ముందుకేసి నడిపించారు. అందరు మిత్రులను ఒకేతాటిపైకి తీసుకొని రావడంలో కీలక పాత్ర పోషించారనీ వారి మిత్రబృందం పేర్కొంది. మండల సమీపంలోని ఓ ఆలయ ప్రాంగణం వారికి వేదికగా చేసుకున్నారు. వారు అభ్యసించిన నాటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకొని, ప్రస్తుతం వారి యోగక్షేమాలు ఒకరికొకరు పంచుకొని అనందడోలికల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా జయబాబు మాట్లాడుతూ ఆపద సమయాల్లో ఆదుకునేందుకు మన బంధువులు ఎవ్వరూ ముందుకురాని సమయంలో మేమున్నామంటూ ధైర్యంగా ముందడుగు వేసేది మిత్రులేనని గుర్తుచేశారు. అలాగే మార్చి 7న మిత్రుడి జ్ఞాపకార్థంగా మరోమారు పూర్తి స్థాయిలో కళాశాలలో సమ్మెళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు బాబు ప్రకటించగా అందుకు మిత్రులంతా సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, శివయ్య, సురేష్ రామతీర్థం, రామకృష్ణ, ప్రసాద్‌రెడ్డి, రంజిత్ కుమార్ (వెంకటేష్), సుబ్బరాయుడు, తిమ్మరాజు, నాగేంద్ర, వెంకటేష్, సుంకన్న,రంగస్వామిలు పాల్గొన్నారు.

రక్తదానం చేద్దాం.. విలువైన ప్రాణాలు కాపాడుదాం

విశాలాంధ్ర - నంద్యాల : ఆపద అవసరార్థులను ప్రాణాపాయ స్థితి సమయంలో వారికి అవసరమైన రక్త గ్రూపు లభించక చాలా మంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారనీ, అలా జరగకుండా ఉండేందుకే ఈరక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని స్టాంప్ రైటర్ల సంఘ జిల్లా కార్యదర్శి ఫరూక్ పేర్కొన్నారు. తన పుట్టినరోజు వేడుకకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం తనకు ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా స్టాంప్ రైటర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ స్టాంప్ రైటర్ ఫరూక్ కుటుంబంలో ఒకనిగా భావించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఫణికుమార్

విశాలాంధ్ర-పాణ్యం: పాణ్యం మండల తహసీల్దార్‌గా ఫణికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అనంతపురం జిల్లా సెట్టూరు మండల తాహసీల్దార్‌గా పనిచేస్తూ పాణ్యంకు బదిలీపై రావడం జరిగిందన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులుగౌడ్ చిత్తూరు జిల్లా తిరుపతికి బదిలీ అయ్యారన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

విశాలాంధ-చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. డీపీఎం ప్రసాదుఆధ్వర్యంలో విద్యార్థినులకు కుష్టువ్యాధి లక్షణాలు, వాటి నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి నిర్ధారణ చేసేందుకు. అవలంబించే పద్ధతులు, చికిత్సా విధానం తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్లు రామలింగారెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 06,ఫిబ్రవరి 2024

భూ కబ్జా కాకుండా చూడండి

మరుగుదొడ్డిని కూల్చివేసి భూకబ్జాకు పాల్పడుతున్నారంటూ కాలనీ మహిళలు ఆందోళన

విశాలాంధ్ర - హొళగుంద : బీసీ కాలనీ సిద్దప్ప గుడి వద్ద ఉన్న సామూహిక మరుగుదొడ్డిని కూల్చివేసి భూకబ్జాకు పాల్పడుతున్నారంటూ కాలనీ మహిళలు సోమవారం ఆందోళన చేశారు.మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని నానా అష్ట కష్టాలు పడుతున్నామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఇంటి వద్ద స్థలాల కొరత ఏర్పడిందని మహిళలు తెలిపారు. గ్రామ కంఠం భూమిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని భూకబ్జా కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలంటూ మహిళలు డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న మరుగుదొడ్డిని కూల్చివేసి తమకు బహిర్భూమికి వెళ్లకుండా నియంత్రించారని మహిళలు వాపోయారు. గ్రామకంఠ స్థలాన్ని కొలతలు చేసి భూకబ్జా కాకుండా చూడాలని కోరారు. సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని భూ కబ్జా జరగకుండా చర్యలు తీసుకోవాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

ప్రజా పోరాటాలకు విరాళాల సేకరణ

విశాలాంధ్ర-కోసిగి : సీపీఐ కు విరివిరిగా విరాళాలు ఇచ్చి ప్రజా పోరాటాలకు బాసటగా నిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ గుండా బస్టాండ్ వరకు మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మిక రైతాంగ యువజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మహిళా సాధికారిక కొరకు వ్యవసాయ కూలీల ఉపాధి హామీ కొరకు ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్నా ఏకైక పోరాట సంస్థ సీపీఐ అన్నారు. భూమి కోసం భుక్తి కోసం పీడత తాడిత ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చల్లపల్లి జమిందారి పోరాటాల ద్వారా దున్నేవానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పంపిణీ చేసిన ప్రజా కార్మిక పార్టీ సిపిఐయేన్నారు. అణగారిన ప్రజల పక్షాన నికార్సుగా నిలబడి నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కంటక విధానాలను అమలుపరుస్తూ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను మరిచిందన్నారు. నల్లధనం వెలికితీత ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన వంటి హామీలను మంటగలిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు మేకింగ్ ఇండియా డిజిటల్ ఇండియన్ ఆర్భాటాలు తప్ప ఏ ఒక్క మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటుచేయలేదనీ , 100 లక్షల కోట్లు అప్పులు తెచ్చి దేశాన్ని అప్పుల భారత్ గా మార్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆస్పరి : వేసవిలో మండంలోని తాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఆదోని పత్తికొండ రహదారిపై రాస్తరోకో నిర్వహించి, ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయ కేంద్రాలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మీనారాయణకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణమూర్తి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రంగన్న, బడే సాబ్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పెషల్ పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర- కర్నూలు : విద్యార్థులకు స్పెషట్ పరీక్షలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో 2017 సంవత్సరంలో చదివి ఉత్తీర్ణులు కానటువంటి (బ్యాక్లాగ్) విద్యార్థులు విద్యార్థుల సమావేశం స్థానిక సీ.ఆర్.భవన్‌లో నిర్వహించుకున్నారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అనుబంధంగా డిగ్రీ కళాశాలలో 2017 సంవత్సరంలో విద్యా అకాడమీ చదివినటువంటి విద్యార్థులు చాలామంది కూడా రెండు మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యి ఉత్తీర్ణుల కాలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కోచింగ్ సెంటర్లలో కోచింగ్ కూడా తీసుకుంటా ఉన్నారని కానీ యూనివర్సిటీ యూ.జీ.సీ, ప్రకారంగా ఐదు సంవత్సరాలు పూర్తి అవడం వల్ల వారికి మరల పరీక్షలు వ్రాసుకునేకి అవకాశం లేనందువల్ల కర్నూలు ,నంద్యాల జిల్లాల్లో వందల మంది విద్యార్థులు తీవ్ర బాధల్లో ఉన్నారన్నారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 2017 విద్యా అకాడమీ ఇయర్ చదివి ఉత్తీర్ణులు కాలేక బ్యాక్లాగ్ సబ్జెక్టులను మిగిలించుకున్న విద్యార్థులకు ప్రత్యేక (స్పెషల్) పరీక్షలను నిర్వహించి వారి భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక పరీక్షలను నిర్వహించి విద్యార్థులను ఆదుకోకపోతే వందల మంది విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశ అనంతరం రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనివర్సిటీ కార్యదర్శి ధనలక్ష్మి ,నగర కోశాధికారి సి.అశోక్ ,విద్యార్థులు పాల్గొన్నారు. వీసీ విద్యార్థులందరికీ కచ్చితంగా పై వారితో మాట్లాడి వారికున్నటువంటి అనుగుణంగా న్యాయం చేస్తానని వైస్ ఛాన్సర్ డాక్టర్. బి.సుదీర్ ప్రేమ్ కుమార్ హామీ ఇచ్చారు.

అంబేద్కర్ గురుకులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : కంబాలపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకలో 5వ తరగతికి ,ఇంటర్ కు 240 సీట్లు ఖాళీగా ఉన్నాయి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుజాత అన్నారు. సోమవారం ఆమె పాత్రికలతో మాట్లాడుతూ కంబాలపాడు గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న 5వ తరగతి,ఇంటర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.5 తరగతికి 80 సీట్లు, ఇంటర్ బైపీసీ 40, హెచ్ ఈ సి 40, ఎంపీసీ 40, సిఈసి 40 ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మొత్తం 240 సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 23 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. దరఖాస్తు చేసుకున్న 5వ తరగతి విద్యార్థులకు మార్చి10 తేదీ ఉదయం 10 గంటలకు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె అన్నారు. సీటు వచ్చిన విద్యార్థులకు ఉచిత భోజనం విద్యతో పాటు దుస్తులు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సి.బెలగల్ : సి బెళగల్ మండల తహసిల్దార్ గా అనుపమ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో సి.బెళగల్ మండల తహసిల్దార్ గా పని చేస్తున్న శేషఫణి బదిలీపై అనంతపురం జిల్లాకు వెళ్లడంతో సత్యసాయి జిల్లా లో తహసిల్దార్ గా పనిచేస్తున్న అనుపమ బదిలీపై కర్నూలు జిల్లా సి బెలగల్ మండల తహసిల్దార్‌గా సోమవారం ఆమె బాధ్యతలను స్వీకరించారు. తహసిల్దార్ గా వచ్చిన ఆమెకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల వీఆర్వోలు,వీఆర్ఏలు తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది తహసిల్దార్‌గా వచ్చిన అనుపమకు స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ ఆఫీసుకు పనులపై వచ్చిన వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలపై స్పందించి వారి పనులు చూస్తానని అని అన్నారు.

స్పందన అర్జీలకు తక్షణ పరిష్కారం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: స్పందనలో ప్రజలు ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ ఏ.భార్గవ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు నగరపాలక సంస్థ పాత కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, శానిటేషన్ కుక్కల బెడద పై కమిషనర్ కు ప్రజలు అర్జీలు అందజేశారు. మరికొందరు టిట్కో గృహానికి చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కమిషనర్‌కు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శశిలత, ఎం.హెచ్.వో. విశ్వేశ్వర రెడ్డి , శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు , ఆర్ ఐ మన్సూర్ బాషా, మేనేజర్ చిన్న రాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ టన్నెల్ దగ్గర విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ టన్నెల్ దగ్గర జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారి ఏడి భైరాగి నాయుడు రాయల్టీ ఇన్స్పెక్టర్ మురహరి సిబ్బంది మట్టి పరిశీలన ఎంతవరకు తరలించారు. ఎంత పరిమాణం తరలించారు. తరలించిన వాటికి రాయితీ చెల్లించాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు.

జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఎమ్మిగనూరులో తహసిల్దార్ కార్యాలయం ముందు గొంతులకు ఉరి తాళ్లు బిగించుకుని రైతులు ధర్నా

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి,ఎస్.మునెప్ప ,నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి

కల్లూరు ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్

హొళగుందలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఆదోనిలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

పెద్దకడబూరులో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండలో తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

దేవనకొండలో తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ఓర్వకల్ తాసిల్దార్ నటరాజ్‌కి విన్నత పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ఆలూరులో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

కోడుమూరులో రాస్తారోకో నిర్వహించిన సీపీఐ నాయకులు

వెల్దుర్తిలో తహశీల్దార్ కార్యాలయంముందు ఆందోళన

ధర్నా ను ఉద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-కోసిగి : జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ సమితి పిలుపుమేరకు సీపీఐ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు మండల కార్యదర్శి గోపాల అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ 2023 సంవత్సరంలో వర్షాలు కురవనందున జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్నదన్నారు. ప్రభుత్వం 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టకుండా, రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని,దీని కారణంగా రైతులు ఖరీఫ్,రబీ సీజన్లో పంటలు వేయడానికి విత్తనాలు,రసాయనిక ఏరువులు, సేద్యపు ఖర్చులకోసం బ్యాంకుల్లో,ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు చేసి పంటలు చేతికి రాకపోవడంతో రైతులు అప్పుల్లో కోల్పోయారన్నారు. జిల్లాలో ఇప్పటికే 20 మందికి పైగా రైతులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఏ సీజన్లో పంట నష్టపోతే ఆ సీజన్లోనే పంట నష్టపరిహారం ఇస్తామన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ కరువు,రైతుల గురించి మాట్లాడడం లేదని,తక్షణమే కరువు ప్రాంతాల్లో పంట వేసి నష్టపోయిన పత్తి,వేరుశనగ,కంది,జొన్న, ఆముదము,కొర్ర, సజ్జ, పంటలకు ప్రతి రైతుకుఎకరాకు 40 వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఉల్లి,మిర్చి ఉద్యానవన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్ట పరిహారం రైతుల ఖాతాలకు తక్షణమే నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుంటే ఒరిగేదేముందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను రెండు లక్షల దాకా రద్దు చేయాలని జిల్లాలో త్రాగునీటిక సైతం దొరకక పశ్చిమ ప్రాంతం గ్రామాలలో నీటి కోసం అలమటిస్తున్నారన్నారు.యుద్ధ ప్రాతిపదిక త్రాగునీటి సమస్యకు నిధులు కేటాయించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దారు రుద్ర గౌడ్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ ధర్నా కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్‌యాదవ్, మంత్రాలయం సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మా నాయక్, కోసిగి మండల సహాయ కార్యదర్శి ఓంకార స్వామి, స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈరేష్, అంజి, వీరేష్, నబీ,రైతు సంఘం మండల అధ్యక్షుడు మూకప్ప,డిహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు తిక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో కరువు సాయం చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, రైతు సంఘం పిలుపు మేరకు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి,ఎస్ మునెప్ప ,నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి జి.చంద్రశేఖర్,నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, నల్లన్న ,సోమన్న ,కృష్ణారెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంగర శ్రీనివాసులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కల్లూరు : పంట నష్టపరిహారం రైతుల ఖాతాలకు తక్షణమే జమ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్ డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు ఏరియా వార్డుల సమితి ఆధ్వర్యంలో కల్లూరు తహశీల్దార్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్ హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలలో కరువు సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు గౌడ్, కస్తూరి నగర్ శాఖ కార్యదర్శి కాజా,ముని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న ,ఏఐవైఎఫ్ అధ్యక్షుడు నగర అధ్యక్షులు బాబయ్య, చంటి,ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు బి.సురేంద్ర యాదవ్, పాల్గొన్నారు.

కేశవరెడ్డి లో టైని టాట్స్ ఎక్స్ పో ప్రదర్శన

విశాలాంధ్ర- కర్నూలు : నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో టైని టాట్స్ ఎక్స్ పో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నర్సరీ నుండి 1వ తరగతి విద్యార్థులు వివిధ నమూనాలను ప్రదర్శించి చక్కగా వివరించారు. లిటరసీ స్కిల్స్, న్యూమరసి స్కిల్స్, జనరల్ అవేర్నెస్, స్టోరీ కార్నర్, రైమ్స్ కార్నర్, పప్పెట్ షో,జానపద కళలు మొదలగు మోడల్ ఎగ్జిబిషన్లు నిర్వహించడంతో పాటు చిట్టి చిన్నారులు వివరిస్తున్న తీరుతెన్నులకు తల్లిదండ్రులు, ప్రజలు ఆనంద తరంగాలలో మునిగిపోయారనడంలో ఎలాంటి సందేహం లేదు. కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల యందు నమూనాలు ప్రదర్శించి, వారు వివరించిన తీరు అమోఘమన్నారు. ఇలాంటి సాహిత్య, విజ్ఞాన ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథంతోపాటు వారిలో దాగివున్న ఆలోచన శక్తిని,సృజనాత్మకతను వెలికి తీసి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడడంలో కేశవరెడ్డి పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ఆలూరు వైసీపీ సమన్వయ కార్యకర్త విరుపాక్షి నాయుడు

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండ మండల కేంద్రంలో సిద్ధం కార్యక్రమానికి మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు బివై.రామయ్య ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విరుపాక్షి మాట్లాడుతూ కార్యకర్తలు సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఈనెల 11 వ తారీఖున అనంతపురంలో జరిగే సిద్ధం కార్యక్ర మానికి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మన నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జేఎస్సీ మండల ఇంచార్జ్ సిద్ధం రాజారెడ్డి,మండల కన్వీనర్ల కప్పట్రాళ్ల మల్లికార్జున,జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట చతుష్టయం తో యుద్ధానికి మీరు సిద్ధమా అని తెలపడం జరిగింది అదేవిధంగా విరుపాక్షి మాట్లాడుతూ మన ఆలూరు నియోజకవర్గంలో కార్యకర్తలు బాధలన్నీ నేను తెలుసుకున్నాను నేను విన్నాను నేనున్నాను మీ అందరికీ న్యాయం చేస్తానని ఇప్పటివరకు అన్యాయం జరిగిన కార్యకర్తలకు అండగా ఉంటానని రాబోయే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుందాం ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం మనం ఇప్పుడు చేసే పోరాటంలో మీ అందరూ భాగస్వాములు అవ్వాలి మన పార్టీని మళ్ళీ అధికారంలోకి తెచ్చుకొని మన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని. సిద్ధం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్ళాలి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త లుబాంబ, వైసిపి సర్పంచులు వార్డ్ నెంబర్లు సచివాలయ కన్వీనర్లు గ్రామ నాయకులు జెసిఎస్ కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అధ్యక్షతన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు ప్రహరి గోడ పరాహరి గోడ ఏర్పాటు చేయాలని, మండలంలో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,పాఠశాలల్లో, కళాశాలలో, సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. విద్యారంగానికి పెద్ద పీట వేస్తామని చెప్పి గొప్పలు చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీట వేయాలని వారు డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులుగా అరుణ్, ఉపాధ్యక్షులుగా : రాజు,హనుమంతు,గౌస్,సుభాన్ మండల ప్రధాన కార్యదర్శిగా : యస్. షేక్షావలి సహాయ కార్యదర్శులుగా : ఆనంద్, మల్లి,వీరుపాక్షి,ప్రశాంత్ కోశాధికారిగా యస్. మొహమ్మద్‌లి మహిళా కన్వీనర్‌గా వై.మల్లేశ్వరి కో కన్వీనర్స్‌గా కె.శ్వేత, బి.జి.తిరుమలమ్మ, యస్.తాయమ్మ,వై.భవాని,బి. సి.అంజలి , జి.సునీత, నందినిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.కార్యవర్గ సభ్యులుగా :మల్లికార్జున, బడేసాబ్, శివకుమార్, శేఖర్, మహీంద్రా, నాయుడు, సిదీక్, నవాజ్ వీరితో పాటు 11మంది కార్యవర్గ సభ్యులుగా, 21 మంది ని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు:మల్లికార్జున, వీరేష్, ప్రసాద్ రెడ్డి, వీరేంద్ర, విష్ణు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించొద్దు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్పందన అర్జీలను పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం వహించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులను, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుడు ఇచ్చిన అర్జీని బియాండ్ ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా సరైన రీతిలో పరిష్కరించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా కృషి చేయాలన్నారు. ఒకవేళ పరిష్కరించలేని అర్జీ అయితే అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు ఎందుకు పరిష్కరించలేమో అందుకు తగినకారణాలను కూడా వారికి వివరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీపై వచ్చిన పలువురు తహశీల్దార్లు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్న లక్ష్మి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు,మంగళవారం 06, ఫిబ్రవరి 2024

పచ్చ మీడియాకు అంతా పచ్చగానే కనిపిస్తుంది

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని పచ్చ మీడియాకు అంతా పచ్చగానే కనిపిస్తుందని మండల వైసీపీ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శ్రీశైలం నుండి ఎస్ఆర్బీసీ, కేసీ కెనాల్‌కు వచ్చే సాగునీటికి రైతులు డబ్బులు ఇచ్చారన్న ఈనాడులో వచ్చిన అసత్య వార్తా కథనాలపై ఎంపీపీ భాగ్యమ్మ గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలను కాపాడుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులను రైతులు సాగునీరు విడుదల చేయాలని ఈప్రాంతరైతులు మొరపెట్టుకున్నారే తప్పా ఏఒక్క అధికారికి డబ్బులు చెల్లించలేదన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో దృష్ట్యా జలాశయాల్లో

పూర్తిస్థాయిలో నీరు లేకపోయినా ఖరీఫ్, రబీసీజన్లో పంటలు ఎండు దశకు చేరుకున్న తరుణంలో రైతుల అభ్యర్థన మేరకు రాష్ట్ర సాగునీటి జలవనుల సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అధికారుల ద్వారా కేసి కెనాల్, ఎస్సార్బీసీ కాలువలకు నీటిని విడుదల చేయించారన్నారు. విడుదలైన రెండు తడుల నీటితో పంటలను పండించుకుంటే రైతులను రాజకీయ పార్టీలకు అంటగట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రైతు ఒక పార్టీకి అంటూ ఉండదు రైతు అన్నది అన్నివర్గాల ప్రజలు కలిసిన కులమని గుర్తుంచుకో వాలన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై మాజీ సర్పంచ్ ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ డైరెక్టర్ గజ్జల కృష్ణారెడ్డి, రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ కొట్టాల భాస్కర్ రెడ్డి, కోట్లో నాగేంద్రరెడ్డి, తదితర రైతులు కలిసి తప్పుడు కథనాలు రాసిన పత్రికా ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు.

సింహగర్జన మహసభ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వికలాంగుల సింహ గర్జన మహ సభ గోడపత్రికలను జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవాధ్యక్షుడు బి ఎల్లప్ప, జిల్లా అధ్యక్షులు బి సి నాగరాజులు విడుదల చేశారు. సోమవారం జిల్లా "వికలాంగుల సంక్షేమ సంఘ కార్యాలయం" నందు జిల్లా "వికలాంగుల సంక్షేమ సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షుడు బి ఎల్లప్ప అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బి ఎల్లప్ప, జిల్లా జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజులు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ హక్కుల సాధన, చట్టాల అమలు, రాయితీ, రిజర్వేషన్లను సాధించునేందుకు ఈ నెల 29న కర్నూలులో "వికలాంగుల సింహ గర్జన మహ సభ ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య

నాయకులు, వికలాంగులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్. మక్బుల్ భాషా, జిల్లా ఉపాధ్యక్షులు బి మద్దిలేటి, కోశాధికారి కె ఈరన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కమతం వెంకటేశ్, ఎం. శివశంకర్, సురేష్, వెంకటేశ్వర్లు, నర్సింహులు పాల్గొన్నారు.

మహిళల సాధికారిక అభివృద్ధి లక్ష్యం- వైసీపీ

విశాలాంధ్ర - చిప్పగిరి : మహిళల సాధికారిక ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కొరకు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని మండల వైసీపీ కన్వీనర్ మారయ్య అన్నారు. సోమవారం కేంద్రమైన చిప్పగిరి వెలుగు కార్యాలయము నందు వెలుగు ఏపీఎం నాగార్జున ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు నాలుగో విడత ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఇచ్చిన హామీలో భాగంగా నాలుగవ విడత ఆసరా నిధులను మహిళల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. మండలంనకు ఆసరా

నాలుగో విడత కింద దాదాపు రూ.12 కోట్ల పొదుపు మహిళల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని, జిల్లాలోని చిప్పగిరి మండలం మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందించిన తగ్గ విషయమన్నారు. మండలంలో 476 గ్రూపులకు గాను 12 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఈ నిధులను 10 రోజులలోపు మహిళల ఖాతాలో జమ చేస్తారన్నారు.

ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని హలిగేరలో ఐదురోజుల క్రితం ప్రమాద వశాత్తు విద్యుదాఘాతం తో కిరాణా షాపు దగ్ధమై రోడ్డున పడ్డ హరిజన రోశమ్మ, ఈరన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ మండల కన్వీనర్ అరవింద్

అధికారులను కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గాయిత్రీకి వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన ఈరన్న సొంతగా గ్రామంలో కిరాణా షాపు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాపు దగ్ధమై రోడ్డున పడడం చాలా బాధాకరమన్నారు. అందులో లక్ష మూడు నగదు, నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు విలువచేసే కిరాణా సరుకులు మొత్తం రూ.5,33,000లు నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గాయిత్రీ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాపు దగ్ధమై జీవనోపాధి కోల్పోయిన హరిజన రోశమ్మ, ఈరన్న కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అరవింద్, శివ, రంజిత్, హనుమేష్, వీరేష్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు రేంజ్ డిఐజిగా సిహెచ్.విజయరావు

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ నూ తన డిఐజిగా సిహెచ్. విజయరావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజిగా రావడం మంచి అవకాశంగా భావిస్తున్నా.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలగ కుండా

గట్టిచర్యలు తీసుకుంటాము. కర్నూల్ రేంజ్ పరిధిలో ఉన్న పోలీసు అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పని చేస్తాము. పోలీసు యంత్రాంగానికి మీడియా సహకారం అందించాలన్నారు.

అసెంబ్లీ సమావేశాలకు ఆటంక పరిస్తే చర్యలు

విశాలాంధ్ర-కౌతాళం : త్వరలోనే జరగబోవు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను ప్రశాంతతకు ఆటంకంపరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సోమవారం సర్పంచులకు నోటీసులు జారీ చేస్తూ ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు, సర్పంచులు, అసెంబ్లీముట్టడి చేసి సమావేశాలకు అడ్డుకుంటామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను చేపట్టింది. సమావేశాల సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడితే చట్టా రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు గోతులదొడ్డి సర్పంచు లక్కే గోవిందు, తిప్పలదొడ్డి సర్పంచు మల్లయ్య, పొదలకుంట సర్పంచ్ రంగస్వామిలకు నోటీసులు జారీ చేశారు.

వేతన పెంపుపై హర్షం

విశాలాంధ్ర-అవుకు: రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిబ్బందికి వేతన పెంపు పై నంద్యాల జిల్లా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల జిల్లా అధ్యక్షురాలు విజయ కుమారి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏండ్ల తరబడి విద్యాశాఖలో డ్రాయింగ్, క్రాఫ్ట్, ఆర్ట్ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లుగా పనిచేస్తున్నారని అన్నారు. 11వ పీ ఆర్ సి ద్వారా 23% వేతనాన్ని పెంచడం హర్షించదగ్గ విషయ

మన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కేవైసీ -వేలిముద్రలు తప్పక చేయించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : రబీ సీజన్లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకున్న వారు ఈ కేవైసీ మరియు వేలిముద్రలు తప్పక చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బూరాన్ దొడ్డి గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ నందు రైతులు సాగు చేసినటువంటి పంటల వివరాలను నమోదు చేసుకున్న వారు తమ గ్రామ రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ అధికారి వద్ద ఈ కేవైసీ మరియు వేలిముద్రలు పదవ తేదీలోగా కచ్చితంగా చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు గడువులోగా ఈకేవైసీని పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ సిబ్బంది మారెప్ప, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు అండగా నిలిచాం

విశాలాంధ్ర - నంద్యాల : చిరువ్యాపారులకు తాము అండగా నిలిచామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా భరోసానిచ్చారు. నంద్యాల పట్టణంలోని చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారాలు చేస్తున్న వారికి మున్సిపల్ గేట్లను రద్దు చేయాలని జిల్లా చిరువ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధుల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిని అభ్యర్థించి వినతి అందజేయడం జరిగింది. ఈమేరకు ఈనెల 31వ తేది జరిగిన మున్సిపల్ సమావేశంలో గేట్లను రద్దు చేయాలని సభలో కౌన్సిల్ సభ్యులు కోరిన మీదట కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ గేట్లను రద్దు చేసేందుకు అమోదం తెలియజేయడం జరిగింది. అయితే తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ కు సీఆర్ కాపీలను సమర్పించి గెజిట్లో పొందుపరచవలసి ఉందని, గెజిట్ నోటిస్ విడుదలయ్యాక గేట్ల వసూలు ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమళ్ల రహీం, సత్యనారాయణ ఉన్నారు.

ఆసుపత్రిలో జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం తనిఖీలు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సోమవారం తనిఖీలు చేపట్టారు. డా. సి.కృష్ణ ప్రసాద్, డా. గణేష్ నాగిరెడ్డి ఆడికిలతో కూడిన ఇద్దరు సభ్యుల బృందం ముందుగా ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో ఆసుపత్రి వైద్యులు, అన్ని విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రజలకు అందించే వివిధ రకాల వైద్య సేవలు నాణ్యత ప్రమాణాలపై ఆరు అంశాలతో కూడిన విధివిధానాలను ఆసుపత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది నుంచి తెలుసుకొని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించనున్నట్లు వైద్యాధికారిణి డా. రంగరవళి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రుక్సానా రజని మనోజ్ కుమార్ సిబ్బంది హనుమంతు జగదీష్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు అందజేత

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలకు అభ్యర్థిగా మిద్దెల నాగలింగం సోమవారం విజయవాడ కాంగ్రెస్ కమిటీ ఆంధ్రరత్న భవనంలో రాష్ట్రమహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి,మాజీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్



చైర్మన్ కొరివి వినయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సిబ్బందికి దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ రమేష్ బాబు, జనరల్ సెక్రటరీ సురేష్‌బాబు, కార్యకర్తలు అయ్యన్న, లక్ష్మన్న, మధు, ఏసురత్నంలు పాల్గొన్నారు.

రాజారావు ఆశయాలు కొనసాగిద్దాం

విశాలాంధ్ర-బనగానపల్లె : గరికపాటి రాజారావు 109 జయంతిని సీపీఐ ఆధ్వర్యంలో

ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ కార్యాలయంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య హాజరై మాట్లాడుతూ గరికపాటి రాజారావు వైద్యుడుగానూ, నటుడు, రచయిత, ఓదర్శకుడిగా ఎంతో మంది ఉత్తమ నటులుగా తయారుచేసి సినీరంగానికి అందించిన గొప్ప అభ్యుదయ వాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు శివ నాగయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీస్సులతో బీవీని భారీ మెజారిటీతో గెలిపిస్తాం - తెలుగు యువత

విశాలాంధ్ర - గోనెగండ్ల: మండలంలో బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్ర చేస్తున్నా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డికి జన నీరాజనం పలుకుతున్నారని మండల తెలుగు యువత నాయకులు రంగస్వామి నాయుడు, సందీప్‌నాయుడు, జయపాల్, పెద్దయ్య, రమేష్‌అచారి, వెంకటేష్ ఆచారి, గోవర్ధన్‌నాయుడు తెలిపారు.ఈ సంద

ర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రజల ఆశీస్సులతో డా. బీవీ జయనాగేశ్వరరెడ్డిని భారీ మెజారిటీ సాధిస్తామని తెలిపారు.ప్రజలు ఈ వైసీపీ పాలనను గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. ఇక ఎమ్మిగనూరులో టీడీపీ-జనసేన పొత్తుతో బీవీ జయనాగేశ్వరరెడ్డి విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. మరోసారి టీడీపీ ప్రభుత్వంలో బీవీ అధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధో కేరాఫ్ అడ్రస్‌గా మారుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు శ్రీను, మునిస్వామి గిడ్డయ్య అశోక్ పాల్గొన్నారు.

అధికారులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివరామయ్య ఆధ్వర్యంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండల విద్యాధికారి స్వరూపకి టంగుటూరు వైద్యాధికారి డా.శివ శంకరుడు ఆల్బెండ జోల్ మాత్రలు అందజేశారు. ఈనెల 9న శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా

మండలంలోని అన్ని పాఠశాలలు అంగన్వాడి స్కూళ్లలో 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఆల్బెండ జోల్ మాత్రలు అందజేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎంవిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వేదిక్ మాథ్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల: కర్నూలులో నిర్వహించిన జిల్లా స్థాయి వేదిక్ మాథ్స్ పోటీల్లో నంద్యాల శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు ఈశ్వర్, ఆదిత్యలను విద్యాసంస్థల అధినేత సుధాకర్ అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రశంశలతో ముంచెత్తారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వేద గణితాన్ని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, సృజనాత్మక శక్తి అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు తక్కువవ్యవధిలో ఎన్నో సమస్యలను వేగవంతంగా పరిష్కరించగలరన్నారు. కార్యక్రమములో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని కె.వి.ఆర్ గార్డెన్ నందు నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దార మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆయా సంఘాలలో ప్రార్థన మందిరాలలో సేవ చేస్తున్న సంఘ కాపరుల శ్రమను, వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ప్రతి నెల రూ.5000 గౌరవ వేతనం

అందిస్తున్నారన్నారు. క్రైస్తవ సంఘాల్లో నెలకొన్న సమస్యలను ప్రతి గ్రామానికి తిరిగి, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.ప్రతిపక్షాలు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ పై చేస్తున్న దుష్ప్రచారాలను సేవకులందరూ గమనించాలన్నారు. నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా దైవ సేవకులందరూ కలిసి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ వై. జోసెఫ్ , క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర సెక్రెటరీ రవికుమార్ , జోనల్ ఇన్చార్జి జాన్సన్ పాల్ , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జయ కాంత్ , జిల్లా అధ్యక్షులు హెంబ్రీ బాబు, నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ రవికుమార్ , ఎబినేజర్ చర్చి యాకోబు , నియోజకవర్గ ఎస్సీ సెల్ బొల్లెద్దుల రామక్రిష్ణ నందికొట్కూరు జోనల్ ఇన్చార్జి ప్రభుదాసు , మౌంట్ ఆలీవ్ చర్చి పాస్టర్ రాజేష్ , జాన్ క్రీసోస్టమ్ , ఇమ్మనియేలు, కౌన్సిలర్ చిన్నరాజు , లాలు ప్రసాద్ పాల్గొన్నారు.

అబద్ధాన్ని నిజమని నమ్మించడంలో అఖిలప్రియ ముందుంటారు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అబద్ధాన్ని నిజమని నమ్మించడంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ముందుంటారని కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయనతన కార్యాలయంలో మాట్లాడుతూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డితో పాటు

మాపై నిరాధార ఆరోపణలు చేశారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ముస్లిం సోదరులకు నేను అన్యాయం చేశానని, వారిపొలం విషయంలో ఎమ్మెల్యేకు చెప్పి న్యాయం చేయలేదని ఆమె ఆరోపించడం జరిగిందన్నారు. ముందుగా ఆ పొలాన్ని తాము కృష్ణవేణి అనే మహిళ వద్ద కొనడం జరిగిందన్నారు. అసలు ఆ పొలాన్ని ఆ మహిళకు మాజీమంత్రి ఎస్ .వి సుబ్బారెడ్డి రాసి ఇచ్చిన పత్రాలను చూపించడం జరిగిందన్నారు. కృష్ణవేణి వద్ద మేము కొని రిజిస్టర్ చేయించుకున్నాక సదరు ముస్లిం మాకు కూడా ఆ పొలంలో వాటా ఉందని తన దగ్గరకు రావడం జరిగిందన్నారు. నేను మానవతా దృక్పథంతో ఆ ముస్లిం కుటుంబానికి న్యాయం చేస్తానని చెప్పి వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈవిషయం తెలియకుండా మాజీ మంత్రి అఖిలప్రియ ముస్లింల పొలాలను లాక్కున్నారని ఆరోపించారన్నారు. గొట్లూరు సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లడం లేదని అఖిలప్రియ అంటుందని గొట్లూరు కుటుంబం ఎల్లప్పుడూ గంగుల కుటుంబం వెంటే ఉంటుందని ఏనాడు మేము పక్క చూపు చూడలేదని సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యే పై నిరాహార ఆరోపణలు చేసిందని స్పష్టమైన ఆధారాలు ఉంటే ఆమె మీడియాకు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి రాజకీయ లబ్ధి కోసము ఎవరిమీదనైనా ఎంతటి బురదనైన చల్లుతారని విమర్శించారు.

టీడీపీలోకి పెద్దపాడు గ్రామస్తులు

విశాలాంధ్ర-కల్లూరు : మండల పరిధిలోని పెద్దపాడు గ్రామానికి చెందిన కొంత మంది తెలుగుదేశం పార్టీ లో చేరారు ఈమేరకు సోమవారం గౌరు దంపతుల సమక్షంలో టీడీపీ కండువాను తప్పుకుని తెలుగుదేశంపార్టీ పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారు మా

ట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 36 వ వార్డ్ పెద్దపాడు గ్రామానికి చెందిన గాలి రెడ్డి చక్రపాణి రెడ్డి,గాలి రెడ్డి లక్ష్మిరెడ్డి,గాలి రెడ్డి పరిధి రెడ్డి,గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో చేరారు.ఈ కార్యక్రమంలో పెద్దపాడు చంద్రకళాధర్ రెడ్డి కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి పర్ల ఎంపిటిసి మేకల శేషన్న, మాజీ ఎంపీపీ బాల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10న జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - కల్లూరు : ఈనెల 10వ తేదీన ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తేదీన నిర్వహించే జనరల్ బాడీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పరమేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఈరన్నస్వామికి వెండి విరాళం

విశాలాంధ్ర - కౌతాళం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామికి ఆదోని పట్టణానికి చెందిన భక్తుడు వెండిని విరాళంగా అంద జేశాడు. పట్టణానికి చెందిన కృష్ణా అనే భక్తుడు మూడు కేజీల 240 గ్రాముల వెండి

ఘట్లను స్వామివారికి కానుకగా అందజేసి తన భక్తిని చాటుకున్నాడు. సోమవారం ఉదయం పుణ్యక్షేత్రానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అనంతరం వెండిని దేవాలయ సిబ్బందికి అందజేశాడు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు భక్తునికి పూలమాలతో సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

రూరల్ మండల తహసీల్దారుగా..

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : చిత్తూర్‌లో ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న రామాంజనేయులునాయక్ కర్నూలు రూరల్ మండల తహసీల్దార్‌గా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కర్నూలు మండల వీఆర్ఏ సంఘం ప్రధాన కార్యద

ర్శి శ్రీనివాసుల ద్వారా అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్‌ను శివరాం అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్లారు.

సిద్ధం మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నంద్యాల : రాయలసీమ ప్రాంతం అనంతరపురంలో త్వరలో నిర్వహించనున్న సిద్ధం మహాసభను విజయవంతం చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని వైసీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా.శశికళరెడ్డి పేర్కొన్నారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు శకుంతలమ్మ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో శశికళ రెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని మహిళా లోకం అంతా రానున్న ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, 175 సీట్లలో విజయం సాధించి తీరతామని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా.శశికళరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జగనన్న మహిళా పక్షపాతి అని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలలో అత్యధికంగా మహిళలకు ప్రాధాన్యత నిచ్చారన్నారు. అలాగే రాజకీయంగా, వివిధ నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50శాతం పైగా అవకాశాలు కల్పించారని తెలిపారు.

కొలిమిగుండ్ల తహసీల్దార్‌గా సునీతబాయి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : కొలిమిగుండ్లమండల తహసీల్దార్‌గా సునీత భాయి సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్‌గా ధోని ఆల్ఫ్రెడ్‌ను బదిలీలో భాగంగా ప్రభుత్వం చిత్తూరు జిల్లాకు బదిలీ చేసింది. అనంతపురం జిల్లా పామిడి తహసీల్దార్‌గా ఉన్న సునీతాబాయి ఇక్కడకు బదిలీ అయ్యారు. రెవెన్యూ సంబంధించిన సేవలను ప్రజలకు అందేలా చూస్తామని ఆమె తెలిపారు.

రుద్రవరం : మండల తహసీల్దార్‌గా మురళీమోహన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతకొన్ని నెలల క్రితం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వెంకట శివ పదోన్నతి పొంది వెళ్లిపోవడంతో ఆస్థానంలో ఇన్చార్జి తహసీల్దార్‌గా రవీంద్ర ప్రసాద్ బాధ్యతలు నిర్వహించేవారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మురళీమోహన్‌ను ఉన్నతాధికారులు రుద్రవరం తహసీల్దార్‌గా నియమించడంతో ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ సంబందంగా ప్రజలు చేసుకునే ప్రతి దరఖాస్తును పరిశీలించి న్యాయం చేసేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉండేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.